RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్హి ఇన్చార్జులు, మండలాల వారిగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి183 పేజీలు 04గురువారం18డిసెంబర్2025

## కాంగ్రెస్‌కు పట్టం కట్టిన గ్రామాలు



**మన సాక్షి గొంతుక డెస్క్** పంచాయతీ ఎన్నికల తుది విడతలోనూ పల్లె ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టారని, ఈ తీర్పు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రతిపక్షాలకు చెంప పెట్టని, గ్రామీణ రాజకీయాల్లో స్పష్టమైన మార్పునకు ఇది సంకేతమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ఓటర్లలో కాంగ్రెసపై విశ్వాసాన్ని మరింత పెంచాయని తెలిపారు. ఈ విజయం పార్టీపై మరింత బాధ్యతను పెంచిందని, గ్రామీణ అభివృద్ధిని ఇంకా వేగవంతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మహేశ్‌గౌడ్ హామీ ఇచ్చారు.

## కేసీఆర్ సీఎం కావాలని పల్లె ప్రజలు తీర్పు



**మన సాక్షి గొంతుక డెస్క్** కేసీఆర్ సీఎం కావాలని.. బీఆర్ఎస్ మళ్లీ రావాలని పల్లె ప్రజలు తీర్పునిచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయాని తెలిపారు.నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కపట నాటకాలకు సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారని అన్నారు. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు.. అది సబ్‌కా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు.. పేదల పథకాలకు ఎసరుపెట్టే కటింగ్ మాస్టర్ అని విమర్శించారు.

## పల్లె పోరులో కాంగ్రెస్ హవా...

**మన సాక్షి గొంతుక డెస్క్** రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో 12,728 గ్రామపంచాయతీలకు గాను ఏకగ్రీవాలు 1205 పంచాయతీలు, నామినేషన్లు వేయని పంచాయతీలు 21, కోర్టు స్టేలతో ఎన్నికలు జరగని 5 స్థానాలను మినహాయిస్తే 11,497 గ్రామాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతునిచ్చిన అభ్యర్థులు 7135 పంచాయతీల్లో విజయం సాధించారు.ఇక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు 3508 పంచాయతీల్లో గెలుపొందగా, బీజేపీ దాదాపు 674 గ్రామాల్లో పాగా వేసింది. ఇలావుండగా.. ఈ ఎన్నికల్లో స్వతంత్రులు, లెఫ్ట్ పార్టీల అభ్యర్థులు తమ సత్తా చాటారు. మూడు ప్రధాన రాజకీయ పార్టీలను ధీటుగా ఎదుర్కొని 1385 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేశారు.




## 22న కొత్త సర్పంచ్‌ల ప్రమాణం




**మన సాక్షి గొంతుక డెస్క్** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల ప్రమాణ స్వీ కార తేదీలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ఈనెల 20వ తేదీకి బదులు 22వ తేదీన కొత్త సర్పంచ్‌ల ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగనుంది.ఈనెల 20వ తేదీన ముహూర్తాలు బాగోలేవని ప్రమాణ స్వీకార తేదీ మార్చాలంటూ ప్రభుత్వానికి పలువురు ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఈనెల 22వ తేదీన కొత్త సర్పంచ్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించాలని పంచాయతీ రాజ్ శాఖ నిర్ణయించింది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్లు డిస్మిస్



**మన సాక్షి గొంతుక డెస్క్** పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట లభించింది. బీఆర్ఎస్ తరపున గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ దాఖలైన అనర్హత పిటిషన్లను శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ కొట్టివేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిలను పార్టీ ఫిరాయింపుల చట్టం కింద అనర్హులుగా ప్రకటించాలన్న పిటిషన్‌లను కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు.

## పవన్ కల్యాణ్ పనితీరు అద్భుతం

**మన సాక్షి గొంతుక డెస్క్** కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. పవన్ పనితీరుకు ఓ ఉదాహరణను వివరించారు.తాజాగా 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిన కార్యక్రమంలో, ఓ కానిస్టేబుల్ తన గ్రామానికి సరైన రోడ్డు లేదని ప్రస్తావించారని చంద్రబాబు గుర్తు చేశారు. . తన శాఖ అధికారులతో మాట్లాడి, అదే వేదికపై నుంచి ఆ గ్రామానికి రోడ్డు నిర్మాణానికి రూ.3.90 కోట్లు మంజూరు చేయించారని వెల్లడించారు. ఈ వేగవంతమైన పనితీరు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.



మన సాక్షి గొంతుక
గురువారం18డిసెంబర్2025

# గెలిచిన ఓడిన ప్రజాసేవకే నా జీవితం అంకితం భూక్య తిరుపతి



మన సాక్షి గొంతుక న్యూస్ మామిడిగూడెం : మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం మామిడి గూడా గ్రామ పంచాయతీలో 14వ తారీఖున నిర్వహించినటువంటి రెండవ విడత సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్యా తిరుపతి ఓటమి పాలయ్యారు అయినా ఆయన నిరాశ చెందకుండా ఎల్లప్పుడూ మామిడి గూడా గ్రామపంచాయతీ ప్రజల కోసమే పనిచేస్తానని మామిడి గూడా గ్రామ పంచాయతీ ప్రజలకే నా జీవితం అంకితమని ప్రత్యక్షంగాను పరోక్షంగానూ సేవ చేయడానికి ముందు ఉంటానని నాకోసం కష్టపడ్డ నా అన్నా, తమ్ముళ్లకు, అక్క, చెల్లెళ్లకు పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## ఆలయ నిర్మాణానికి విరాళం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని రామచంద్రపురం గ్రామంలో శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి పునర్నిర్మాణానికి, కీర్తిశేషులు,కుడికాల జనమ్మ బాల సిద్దయ్య, కుమారుడు కుడికాల,రవి, మమత, శివ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణంలో ఆలయము ముందు ధ్వజస్తంభన ప్రతిష్ఠించేందుకు విరాళముగా,240000, రెండు లక్షల నలభై వేల రూపాయలు అందించారు, ధ్వజస్తంభన ట్రాన్స్పోర్ట్ ఖర్చు మరియు క్రేన్ తో సహా అట్టి ధ్వజస్తంభన ప్రతిష్టాపన పూర్తి అయ్యేవరకు అన్ని ఖర్చులు మేమే అందిస్తామని అన్నారు, ఆలయపున నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలు కుడికాల రవి మమత ల ను,గ్రామస్తులు ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య, మారోజు సత్యనారాయణ ,ఆముదాల మల్లారెడ్డి, నాచగోని సిద్దేశ్వర్, సుంకే కనకయ్య ,ఆముదాల ఇంద్రారెడ్డి ,నర్మేట చంద్రమౌళి, పైసా నాగరాజు ,కొన్నే బాలరాజు ,ఆముదాల భూపాల్ రెడ్డి ,వేములవాడ చంద్రమౌళి ,జయరాములు, ఉత్కం శీను ,పులిగిల్ల విశ్వనాథం, నేరెళ్ల రమేష్, బండపల్లి రవీందర్ ,కుడికాల భవ్య, కుడికాల జాహ్నవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంతకాలం విజయోత్సవ ర్యాలీలు నిషేధం



ప్రశాంత వాతావరణంలో మూడో విడత పోలింగ్...పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్ల పరిశీలించన డీసీపీ

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా మూడవ విడత ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు జిల్లాలో భద్రతా చర్యలను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ బీమారం, ఇందారం, జైపూర్, చెన్నూర్, కోటపల్లి లలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి పై బందోబస్త్ పై అప్రమత్తంగా ఉండాలని ఏలాంటి ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పోలీస్ అధికారులతో పర్యవేక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎటువంటి అంతరాయం లేకుండా శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమల్లోనే కొనసాగుతుందని, మూడు దశల పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఏ విధమైన విజయోత్సవాలు, ర్యాలీలు, బైక్ శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండడానికి ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ నాయకులు సహకారం అందించాలని డీసీపీ కోరారు.

## శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న) దర్శించుకున్న మంత్రి అడ్లూరి..





జగిత్యాల జిల్లా డిసెంబర్ 16 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న ) స్వామి వారిని దర్శనని కి వచ్చిన ఎస్సీ.ఎస్టీ.సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆలయ పండితులు మేళ తాళాల మధ్య స్వాగతం పలికరు అనంతరం మంత్రి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరు అనంతరం వారు మాట్లాడుతూ మల్లికార్జున స్వామి మహిమగల దేవుడు అని ప్రతి సంవత్సరం స్వామి వారిని దర్శించుకుంట అన్నారు.స్వామి ఆశీస్సులు ధర్మపురి ప్రజలకు ఉండాలని కోరుకున్న అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, ట్రస్ట్ ఫౌండేషన్,శాంతయ్య ఆలయ ఈఆర్వో విక్రమ్, సుద్దాల శేఖర్ గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 3వ విడత ఎన్నికల ప్రక్రియ



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లామంచిర్యాల జిల్లా లోని 3వ విడత సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు, 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలలో 1 లక్ష 6 వేల 889 మంది ఓటర్లు ఉండగా 87.78 శాతంతో 93 వేల 822 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటల వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ఎన్నికలలో గెలుపొందిన వారు విజయోత్సవ వేడుకలు నిర్వహించకూడదని తెలిపారు. గ్రామపంచాయతీ నూతన కార్యవర్గం సమన్వయంతో గ్రామీణ స్థాయి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా 3వ విడతలలో పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## పంచాయతీ ఎన్నికల కేంద్రని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

జగిత్యాల జిల్లా డిసెంబర్ 16 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)ధర్మపురి నియోజకవర్గం గొల్లపెల్లి మండలం మూడో విడత పంచాయతీ ఎన్నికలు కేంద్ర లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఆర్ వో ను పరిస్థితుల వివరాలను అడిగి తెలుసు కున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండాచూడాలి ఎన్నికలు శాంతియుతంగా జరగాలని తెలిపారు పోలీసులు ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ చూడాలని అన్నారు వారి వెంట ఆర్డిఓ మధుసూదన్,గొల్లపెల్లి మండల తాసిల్దార్ అబ్దుల్ మజీద్,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్ లను అభినందించిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సంకెపల్లి గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సర్పంచ్ గా దేశ్ పాండే శ్రీనివాస్ 154 ఓట్ల మెజార్టీతో విజేతగా నిలవగా, ఉప సర్పంచ్ గా ఉప్పరి రవీందర్ సగర, వార్డ్ మెంబర్లుగా తాళ్లపల్లి రుక్కమ్మ, కవ్వగూడెం మల్లేశం యాదవ్, ఉప్పరి లావణ్య శ్రీనివాస్ సగర, తోకల గోవర్ధన్ యాదవ్, తోకల సబిత పరమేశ్వర్ యాదవ్ లు విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే 5 సంవత్సరాలలో గ్రామాన్ని అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టడం కోసం కృషి చేస్తానని, గ్రామాభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజాప్రతినిధులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఇరుకుంటతండా సర్పంచిగా పాత్లోత్ లక్ష్మణ్ నాయక్

# 66 ఓట్ల మెజార్టీతో ఘన విజయం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోనిఇరుకుంటతండా సర్పంచిగా పాత్లోత్ లక్ష్మణ్ నాయక్ 66 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యత 'నాపై పెట్టినందుకు గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు, మా వార్డు సభ్యులందరికీ సేవకునిగా పనిచేస్తా' అని, ఎవరికీ ఏ సమస్య వచ్చినా గ్రామస్తులతో కలిసి పని చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రధాన ధ్యేయమని తెలియజేశారు. గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

# గతంలో పతి సర్పంచ్.. నేడు సతి సర్పంచ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎర్వగూడ గ్రామ సర్పంచ్ పాండు గతంలో సర్పంచ్ కాగా.. నేడు సతి మన్నె పద్మ పాండు ముదిరాజ్ సర్పంచ్ గా 153 ఓట్ల మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ ప్రస్తుతం తన భర్త సొసైటీ డైరెక్టర్ గా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎర్వగూడ, కొత్తపల్లి, ఎల్వెర్తి మూడు గ్రామాల రైతులు పాండు ముదిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకొని సొసైటీ డైరెక్టర్ గా పదవిని కట్టబెట్టారని పేర్కొన్నారు. గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని, ప్రజల సమస్యలను తన సమస్యలుగా అనుకొని పరిష్కరించారని నూతన సర్పంచ్ పద్మ తన భర్తను కొనియాడారు. నూతన సర్పంచ్ దంపతులు చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే.. సర్పంచ్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. గ్రామంలో ఉన్న పెండింగ్ పనులను ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

# గొల్లపెల్లి గ్రామ.సర్పంచ్ గా నీరజ,సతీష్ రెడ్డి.




జగిత్యాల జిల్లా డిసెంబర్ 16 మన సాక్షి గొంతుక ( గంగాధర మధుసూదన్ ): గొల్లపెల్లి గ్రామ సర్పంచ్ స్వాతంత్ర అభ్యర్థి గా 582 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో సమస్యలను అన్నింటిని విడతలవారీగా పరిష్కరిస్తానని గ్రామస్థుల సమక్షంలో హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. మండల ప్రజలకు అభినందనలు ధన్యవాదములు తెలిపారు.

## కొమురవెల్లి మండల కేంద్రంలో గెలుపొందిన

# సర్పించులకు శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామ సర్పంచ్ గా ఏర్పుల కృష్ణ కళ్యాణి, రాంసాగర్ సర్పంచ్ గా అక్కినపల్లి రాజ్యలక్ష్మి, పోసాన్ పల్లి సర్పంచ్ గా జెర్రిపోతుల నర్సింహాలు, మర్రిమూచ్చాల సర్పంచ్ గా జంగని రవి కాంగ్రెస్ పార్టీ, గురువన్నపేట్ట సర్పంచ్ గా జహంగీర్ ఇండిపెండెంట్ అభ్యర్థి, తపస్ పల్లి సర్పంచ్ గా పుట్ట కనకరాజు, రసులాబాద్ సర్పంచ్ గా పచ్చిమడ్ల స్వామి గౌడ్ అనూష బిఆర్ఎస్ పార్టీ, లెనిన్ నగర్ సర్పంచ్ - దాసరి పర్శరాములు, బిఆర్ఎస్ కొమురవెల్లి సర్పంచ్ గా గొల్లపల్లి పద్మ ఆంజనేయులు స్వతంత్ర అభ్యర్థి గా ఎన్నికయ్యారు.

# చందిప్ప గ్రామ సర్పంచిగా మాదోళ్ళ మల్లికార్జున్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోనిచందిప్ప గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాదోళ్ళ మల్లికార్జున్ 201 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పై ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నగరంలోని ఆయన నివాసంలో నూతన సర్పంచ్ మల్లికార్జున్, ఉప సర్పంచ్ లింగంపల్లి లక్ష్మీ నర్సింలు మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్ మాట్లాడుతూ మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లను కేటీఆర్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామంలో ఉన్న పెండింగ్ పనులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని సర్పంచ్ తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# గుండేటిరాజేష్ ఏనాగార్జునకు సన్మానం



పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల. మన సాక్షి గొంతుపాలకుర్తి మండలం కన్నాల గ్రామం.మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు.. డిసిసి అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్యే. పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గం పాలకుర్తి మండల కన్నాల గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్కరామస్వామి గెలుపుకు కృషిచేసిన కన్నాల గ్రామ ఇన్చార్జి గుండేటి రాజేష్ఏ నాగార్జునను ఘనంగా సన్మానించిన కన్నాల గ్రామ సర్పంచ్.. ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు.... మల్కరామస్వామినీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినప్పటినుండి చివరి వరకు గెలిచే వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను. కొంతమంది ముఖ్యులను కలుస్తూ పర్యవేక్షిస్తూ అక్కడక్కడ అవసరమన్నచోట అసంతృప్తులను బుజ్జగిస్తూ గెలుపు కోసం చాణక్య నీతితో పావులు కదుపుతూ పార్టీ అంటే సుప్రీమ్ అని పార్టీకి పనిచేసే అభ్యర్థిని గెలిపించుకుంటే పార్టీ గుర్తిస్తుంది చెబుతూ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాజీ ఎంపిటిసి దేవి లక్ష్మీ నరసయ్యను ఉపసంహరించి పార్టీలో మీకు భవిష్యత్తు ఉంటుందని చెప్పి. లోకల్ క్యాడర్లో ఉత్సాహాన్ని నింపి ప్రతి ఎదుటివారిని కదలికలను గమనిస్తూ సూచనలు చేస్తూ కన్నాల గ్రామంలోనే తిష్ట వేసి దీక్షల పనిచేసి అభ్యర్థన గెలిపించి తీసుకొస్తానని కాంగ్రెస్ పెద్దలకు మాట ఇచ్చి గెలిపించడం జరిగింది.. పెద్దల ఆశీస్సులతో గుండేటి రాజేష్ఏ నాగార్జునను అభినందించడం కూడా జరిగింది.. ఈరోజు కన్నాలలో విజయోత్సవ ర్యాలీ జరిగింది.. ర్యాలీలో సర్పంచ్ మల్కా రామస్వామి.. ఉప సర్పంచ్ సయ్యద్ చాంద్ పాషా.. వార్డు సభ్యులు.. మాజీ ఎంపిటిసి దేవి స్రవంతి.. మాజీ సర్పంచ్ చంద్రకళ.. సీనియర్ నాయకులు ఎండి ఫయాజ్ బుర్ల నారాయణ.డాక్టర్ శ్వేత తిరుపతి. యువత.. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రావులపల్లి కలాన్ సర్పంచిగా వానరాసి సువర్ణ కృష్ణమూర్తి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోనిరావులపల్లి కలాన్ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వానరాసి సువర్ణ కృష్ణమూర్తి 387 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా బుధవారం నూతన సర్పంచి దంపతులను గ్రామస్తులు గజమాలతో సత్కరించారు. సర్పంచ్ సువర్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తన సమస్యలుగా అనుకొని విడతలవారీగా పరిష్కరిస్తానని గ్రామస్తుల సమక్షంలో చెప్పారు. గ్రామ సర్పంచిగా గెలిపించిన ప్రతి ఒక్క ఓటరు మహాశయులకు సర్పంచ్ సువర్ణ కృతజ్ఞతలు తెలియజేశారు

# కొత్తగూడెం శేషగిరిభవన్ లో జాతీయ సంఘాల అఖిలపక్ష సమావేశం.

గోదావరిఖని మైన్స్ ఏరియా. మన సాక్షి గొంతుకసింగరేణి. ఏరియాలో.అన్ని ప్రజా,కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను, కోల్ బెల్ట్ శాసనసభ్యుల తో కలిసి పోరాటాలు, ఉద్యమాలు చేస్తాంప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే బొగ్గును బంద్ చేపిస్తాంసింగరేణికే బొగ్గు గనులను కేటాయించాలి డిమాండ్ప్రైవేటు బొగ్గు బ్లాక్ టెండర్ వచ్చినా అడ్డుకుంటాంయాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు ఇస్తే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటాం కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణికి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ఆదాని గ్రూప్, ఏ.ఎం.ఆర్, మెగా క్రిషా రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వంకు చెందిన జెన్ కో,సంస్థలు టెండర్ లో పాల్గొనేందుకు ప్రయత్నం చేస్తే



సహించబోంసింగరేణి బొగ్గు బ్లాక్స్ ప్రైవేటు కు వెళితే సింగరేణి మనుగడ కుంటుపడుతుందని, కార్మికులు,అధికారులు భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని అన్నారుసింగరేణికి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేయాలని కోరారు.అదేవిధంగా సింగరేణి లో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, యూనియన్ లు చేసిన పోరాటాలను స్ఫూర్తి తో సింగరేణి లో ఉద్యమాలు చేయడం వల్ల సింగరేణి మనుగడ కొనసాగుతుంది.సింగరేణి పరిరక్షణకై అన్ని రాజకీయ పార్టీలను,ప్రజా,కార్మిక సంఘాలను కలుపుకొని సకలజనుల సమ్మెకు పిలుపునిస్తాం డిసెంబర్ 19న గోదావరిఖని భాస్కర్ భవన్ లో అన్ని రాజకీయ పార్టీల,ప్రజా,జాతీయ కార్మిక సంఘాలతో కలిసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం

## ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్ సన్మానించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం. మన సాక్షి గొంతుక., ఆకెనపల్లి గ్రామ ప్రజల మద్దతు, నా సహచరుల సహకారం మరువలేనిది, ఆకెనపల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం-సర్పంచ్ గాదే స్రవంతి-సుధాకర్ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,గోదావరిఖని:మంగళవారం రోజున రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన శ్రీ గాదె స్రవంతి సుధాకర్ పాటు నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్స్ 1.వార్డు ఉప్పులేటి శేఖర్ 2. ఉప-సర్పంచ్ ఐలవేణి అనసూర్య 3.వార్డు రైల్లా సాగర్ 4.వార్డు ఉప్పులేటి మల్లమ్మ 5.వార్డు ఉప్పులేటి మమత 6.వార్డు మర్రి రాజ్ కుమార్ 7. వార్డు ఉప్పులేటి పద్మ 8. వార్డు మెండే కవిత గార్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సర్పంచ్ దంపతులు గాదె స్రవంతి-సుధాకర్ సన్మానించి ఉన్నతమైన చదువులు కలిగిన మీలాంటి వారు ప్రజాక్షేత్రంలో ఉండాలని మీ మేధస్సు గ్రామ అభివృద్ధికి ఉపయోగపడాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని ఆకెనపల్లి గ్రామ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని సర్పంచ్ దంపతులను సన్మానించి అభినందించడం జరిగినది.నూతన సర్పంచ్ గాదే సుధాకర్-స్రవంతి భావోద్వేగానికి గురై నేను ఇవ్వాళా ఈ స్థాయిలో నిలబడ్డానంటే ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నన్ను సోదరుడిగా భావించి నన్ను ఆశీర్వదించి ప్రోత్సహించడం వల్లనే ఈ స్థాయిలో ఉన్నానని, వారు లేనిదే నేను లేనని అదేవిధంగా ఆకెనపల్లి గ్రామ ప్రజానీకానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎన్నికలు మొదలైంది నుండి నా వెంట ఉండి నాకు అండగా నిలిచి నాకు పూర్తి సహాయ సహకారాలు అందించిన నాసహచారులందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని నామీద నమ్మకంతో నన్ను గెలిపించిన ఆకనపల్లి గ్రామ ప్రజానీకానికి రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.



# జాతీయ పెన్షనర్స్ డే జరుపుకున్న చౌదరి గూడ వాసులు



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక.బుధవారం ఉదయం జి ఎచ్ ఎం సి పరిధిలోని పోచారం సర్కిల్ చౌదరి గూడ వెంకటాద్రి టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ లో జాతీయ పెన్షనర్స్ డే పురస్కరించుకొని పెన్షనర్ల కొరకు కృషి చేసిన ధరమ్ స్వరూప్ నకారా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ దేశం లో రకరకాల పెన్షన్ ఫండ్లు ఉండటం మూలాన ఒకరికి ఎక్కువ తక్కువ పెన్షన్ లభిస్తుంది.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక రకం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ఇ పిఎస్(ఎంప్లాయిస్ పెన్షన్ స్కీం)-95, సింగరేణి కార్మికులు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం(సిఎంపిఎస్)-98 ప్రకారం కనీస పెన్షన్ నెలకు రూ.1,000 మాత్రమే పొందుతున్నారు.2004 తరువాత వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని ఆందోళనలు, నిరసనలు తెలుపుతున్నారు. ప్రతి పెన్షనరకు గౌరవప్రద,సుఖవంత జీవితం గడిపేందుకు, అన్ని రకాల వైద్య సదుపాయాలు ఉచితంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధానకార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, వెంకటాద్రి టౌన్ షిప్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వినోద్,ఎం.శాంభయ్య, కె.రాములు,ఏ.మల్లయ్య,వి.సుధీర్, కొమురయ్య, జగదీశ్వర్ రెడ్డి, ఎం.రాజా నర్సు.కె.నారాయణ తదితర పెన్షనర్లు పాల్గొన్నారు.

# పార్టీ వ్యతిరేకులపై ఫిర్యాదు చేస్తాం..



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డిలను విమర్శించే స్థాయి నూకల బాల్రెడ్డి ది కాదు అని మండల ఇంచార్జ్ బండకింది హరిబాబు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బచ్చన్న పేట మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ మండలంలో అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి గ్రామస్థాయిలో గ్రూపు రాజకీయాలు చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకి భారీ నష్టం వాటిల్లి, కొన్ని సర్పంచ్ స్థానాలు కోల్పోవడం జరిగిందని, వారిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మండల నాయకులు అందరం కలిసి వెళ్లి ఫిర్యాదు చేస్తామని అన్నారు. గ్రామంలో ఎవరైతే పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారో అందరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి అధిష్టానానికి తెలియజేస్తామని, వారిని క్షమించే పరిస్థితి లేదని అన్నారు. ప్రజాసేవ చేయడానికి పార్టీ బలోపేతం చేయడానికి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మండలంలోని పలు గ్రామాలలో కార్యకర్తలను, నాయకులను కలుస్తూ ఉంటే వారికి ఏ ప్రోటోకాల్ ఉందని మండల అధ్యక్షుడు అనడం విడ్డూరంగా ఉందని, వారిని అడిగే స్థాయి నీది కాదని హెచ్చరించారు. ఆరు నెలల క్రితమే పార్టీ నుండి దూరం పెట్టిన ఇంకా మండల అధ్యక్షుడు అని చెప్పుకోవడం జరుగుతుందని,దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు ఇజ్జగిరి రాములు, అల్వాల నర్సింగరావు, మాజీ ఎంపీటీసీ ఎండి మసూద్, బాలకిషన్, దాత్రపు నరేష్, తిరుపతిరెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, సద్ది నర్సిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచులు గెలిచిన పిఏసిఏస్ డైరెక్టర్లు.

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పిఏసిఏస్ డైరెక్టర్లు ఉన్న ఇద్దరు డైరెక్టర్లు తమ్మడపల్లి సర్పంచ్ బేజాడి సిద్దులు, లింగంపల్లి సర్పంచ్ మద్దికుంట రాధారెడ్డి సర్పంచులు గా గెలవడంతో పిఏసిఏస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, డైరెక్టర్లతో కలిసి శాలువలతో సన్మానించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. వారు మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికి సర్పంచిగా గెలవడం గొప్ప విషయమని, మీ పరిపాలనలో ఆ గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు వేముల లక్ష్మణ్ గౌడ్, దాసారం శ్రీనివాస్ ,కానుగంటి బాలచందర్, గడిపే ప్రభాకర్, భాస్కర్, సీఈఓ కాషా ,బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం..

## పరాజయం పొందిన ప్రజలకు అందుబాటులో ఉంటా...





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం 14వ తేదీన జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోచన్నపేట గ్రామానికి చెందిన కొయ్యడి శ్రీనివాస్ పోటీచేసి 18 ఓట్లతో ఓటమి పొందారు. ఈ ఓటమితో కృంగిపోకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి కొయ్యడి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా గెలిస్తే ఏ విధంగా అయితే ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చాను అదేవిధంగా ఓడిన ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడానికి తన వంతు సహాయాలు అందిస్తూ, నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఒక్క ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గెలుపు ఓటమిలు సహజమని, గెలుపు అంచుల వరకు వెళ్లి ఓటమి చెందిన కృంగిపోకుండా ప్రజలకు సేవ చేస్తానని తనకు ఓట్లు వేసిన ప్రజలకు, అభిమానులకు, నాయకులకు ,కార్యకర్తలకు, అందరికీ నా యొక్క నమస్కారాలు అని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్, నల్ల మహేందర్, సద్ది నర్సిరెడ్డి, దత్రపు నరేష్, శ్రీపతి ప్రభాకర్,నర్మెట్ట బాలరాజు, ఆరే మల్లేష్,కొయ్యడి లింగం,దత్రపు దేవయ్య,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

